# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 22, మార్చి 2023 — 8 పేజీలు


## ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

2 లో..

## వసంతుడే పెళ్లి కొడుకు

### శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ఉ--అంటే నక్షత్రం గా--అంటే గమనం నక్షత్ర గమనాన్ని లెక్కించటం ప్రారంభించే రోజును ఉగాదిగా మనం జరుపుకొంటాం ఉగాది అనే పదం యుగాది నుండి వచ్చింది సంవత్సరంలో మొదటి రోజు అని అర్థం..జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగులుకొల్పి మానవాళిలో నూతన ఆశయాలను అంకురింపచేసే శుభదినం శిశిరం తర్వాత వసంతం వస్తుంది. చెట్లు చిగురించి ప్రకృతి శోభాయమానంగా ఉంటుంది. కోయిలలు ఆ చిగురుటాకులను తిని గొంతు సవరించుకొని కుహూ కుహూ అనిపాడుతాయి... ఉగాది పుట్టుక....చైత్రశుద్ధ పాడ్యమినాడు బ్రాహ్మదేవుడు విశ్వాన్ని సృష్టించాడని పురాణాలు చెపుతున్నాయి. ఇంకొక కథనం ప్రకారం సోమకారుడు బ్రహ్మ దగ్గర నుండి వేదాలను దొంగిలించాడని, అప్పుడు విష్ణుమూర్తి మత్సవతారంలో వెళ్లి సోమకారుణ్ణి వదించి వేదాలను తీసుకొని వచ్చి బ్రహ్మదేవుడికి అప్పగించాడట ఆ రోజునే ఉగాదిగా జరుపుకుంటమటని పురణాలు చెప్పుతున్నాయి.

వివరాలు 2 లో..



## కొమురం భీం ఆశయాలు నెరవేరడం లేదు

-బ్రిటిష్, నిజాంల కాలంలో కూడా ఇంత నియంతృత్వం లేదు...

-నాసిరకం బియ్యంను, తినలేక పోతున్నాం

-బ్రతికుండగానే చంపేస్తున్నారు, జీవచ్ఛవాల్లా బతుకుతున్న గిరిజనులు

-ధనిక రాష్ట్రంలో ఐటిడీఏల నిర్వీర్యం, గిరిజనులకు అన్యాయం..

-అటవీ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం... భట్టి విక్రమార్క

2 లో..



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

బట్టి పాదయాత్ర ఆరవ రోజుకు చేరింది. మంగళవారం రోజు పాదయాత్ర జైనూర్ మండలం జామ్నే నుంచి ప్రారంభమై రాసి మెట్ట, బుసిమెట్ట, బుసి మెట్ట క్యాంపు మీదుగా కెరిమెరి గ్రామానికి చేరుకున్నది.

## మానవ మనుగడకు అడవుల పాత్ర కీలకం



2 లో..

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మానవ మనుగడలో అడవుల పాత్ర ఎంతో కీలకమైందని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అడవుల ఆవశ్యకత తెలుపుతూ అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని మంత్రి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు.

వివరాలు 2 పేజీ

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



## టి.ఎస్-ఐపాస్ ద్వారా నిర్దేశిత సమయంలోగా అనుమతులు మంజూరు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

జిల్లాలో పరిశ్రమల స్థాపన దిశగా అనుమతుల కొరకు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించిటి.ఎస్,-ఐ పాస్ ద్వారా అర్హత గల పరిశ్రమలకు నిర్దేశిత సమయంలోగా సంబంధిత అనుమతులను అందజేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరయ్యారు.

## దండేపల్లి, జన్నారం పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన సిపి రెమా రాజేశ్వరి

2 లో..



# వసంతుడే పెళ్ళి కొడుకు, శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది

**మొదటిపేజీ తరువాయి :** ఇంకొక కథనం ప్రకారం సోమకారుడు బ్రహ్మ దగ్గర నుండి వేదాలను దొంగిలించాడని, అప్పుడు విష్ణుమూర్తి బత్స్యవతారంలో వెళ్లి సోమకారుణ్ణి వదించి వేదాలను తీసుకొని వచ్చి బ్రహ్మదేవుడికి అప్ప గించాడట ఆ రోజునే ఉగాదిగా జరుపు కుంట మటని పురణాలు చెప్పుతున్నాయి. ఉగాది నుండే తెలుగు సంవత్సరం ప్రారంభం అవుతుంది. కాబట్టి తెలుగు వారు ఇల్లు, వాకిలి శుభ్రపరిచి ఆవుపేడతో కల్లాపిచల్లి, తలంటూ స్నానాలు చేసి కొత్త బట్టలు దరిస్తారు. ఈ రోజునే కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఉగాది ప్రత్యేకతలు1. ఉగాది పచ్చడి...వసంత ఋతు ఆగమనమై ప్రారంభమైన రోజు షడ్రుచులు(ఆరు రకాల రుచులు) గల పచ్చడిని తయారు చేస్తారు...తీపి-మధురం, పులుపు- ఆమ్లం, ఉప్పు-లవణం, కారం-కటు, చేదు-తిక్త, వగరు-కాషాయం తగిన మోతాదులో మన రుచికి తగినట్టుగా కలిపి తయారు చేస్తారు. అదే ఆరు రుచుల సమ్మేళనం...సంవత్సరం పొడువునా ఎదురయ్యే మంచి, చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలనే సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.

**2.పంచాంగ శ్రవణం**

తెలుగు వారు పంచాంగ శ్రవణం జరుపుట ఆచారంగా వస్తుంది. పంచాంగ శ్రవణంలో మనస్థితి గతులను ముందే తెలుసుకోవచ్చు పంచాంగ శ్రవణంలో తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అనే ఐదు అంశాల గురించి ప్రస్థా విస్తారు. ఆ సంవత్సరం మనం తీసుకో బోయే నిర్ణయాలు జాగ్రత్తగా ఆలోచించి తీసుకోవటానికి అవకాశం ఉంటుంది.

**3.కవి సమ్మేళనం**

సాయంకాలం కవులందరు ఒకేచోట చేరి కవి సమ్మేళనం నిర్వహిస్తారు. ఇందులో కవితలు, పద్యాలు ఉగాది ప్రాశస్త్యం గురించి పాడుకోవడం జరుగుతుంది.

**ఉగాది జరుపుకోవడం వెనుక శాస్త్రీయ కారణాలు?**

ఉగాది వసంత ఋతువులో వస్తుంది. ఈ కాలంలోఅనేక రకాల విషజ్వరాలు, ఆటలమ్మ, ఇంకా చాలాకరాల వ్యాధులు వ్యాపించే సమయమిది. అనేక మంది వీటి బారినపడి మరణిస్తుంటారు. ఈ సమయాన్నే మన ఋసిపుంగవులు "యమద్రంస్టలు" అన్నారు. యముడు తనకోరలు బయటకు పెట్టి అనేక మంది జనులను నాశనం చేస్తాడని అర్థం. కాబట్టి జనులు ఈ కాలంలో ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడమే, దీని వెనుకున్న శాస్త్రీయ అంశం ఉగాది పచ్చడి ఒక మహౌసధం. ఇది ఉగాది రోజు మాత్రమే కాదు ఉగాది మొదలుకొని శ్రీరామనవమి వరకు స్వీకరించాలి ఈ ఉగాది పచ్చడి తినడం వలన శరీరంలో రోగానిరోధక శక్తి పెరిగి ఆ సంవత్సరాంతం రోగాలు దరిచేరవు.. ఉగాది రోజు తైలభ్యంగన స్నానం(శరీరానికి నువ్వుల నూనె పట్టించి నలుగు పిండితో చేసే స్నానం) శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను తొలగిస్తుంది.

**ఉగాది ఆచారాలు...**

ఈ రోజున షడ్రుచులు పచ్చడి తినడం, పంచాగ శ్రవణం, మిత్రదర్శనం, ఆర్యుల పూజించడం, గోపూజ, రైతులు ఏరువాక సాగించడం, రైతులు బొబ్బట్లు తయారు చేయించి కాడెద్దులకు ఆహారంగా ఇచ్చి పూజించడం జరుగుతుంది.

ఇదే మన ఉగాదికి ఉన్న ప్రత్యేకత, తెలుగు వైభవం ప్రభవించేలా విశ్వంలో తెలుగు వారు ఎక్కడ ఉన్న ఈ పండగను ప్రత్యేకంగా జరుపుకుంటారు.

# కొమురం భీం ఆశయాలు నెరవేరడం లేదు

**మొదటిపేజీ తరువాయి :**పాదయాత్రలో తమ బాధలను, గోడును గిరిజనులు వెళ్ళబో సుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలే, పింఛన్లు ఇవ్వడం లేదు. మిషన్ భగీరథ నీళ్ల రావట్లేదు. నాసిరకమైన రేషన్ బియ్యం తినడం వల్ల కడుపునొప్పి వస్తుందని చెప్పారు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ కూడా రావడం లేదు, వైద్యం అందడం లేదు. పీజీ చదివినా కూడా సర్కార్ నౌకరి దొరకడం లేదు. ప్రతి గ్రామంలో అటవీ అధికారులతో ఇబ్బందులు తలెత్తు తూన్నాయి,ఇలా సమస్యల వలయంలో జీవిస్తు న్నామని వారి ఆవేదన అడుగడుడునా వివరించే ప్రయత్నం చేశారు.

**--బ్రతికుండాగానే చంపిన్రు...**

జైనూర్ మండలం జామ్నే గ్రామం నుంచి కెరిమెరి వెళ్తుండగా మార్గమధ్యంలోని బూసిమెట్ట క్యాంపు(అంది సమాజం తెగ) గిరిజనులు ఎదురొచ్చి, ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వల్ల తమకు కొత్త పాసుపుస్తకాలను ఇవ్వలేదని, పాత పాస్ పుస్తకాలను చూపిస్తూ భట్టికి ఫిర్యాదు చేశారు. తమకున్న భూమిని ధరణిల్లో ఎక్కించకుండా, ఆన్‌లైన్ చేయకుండా, చేస్తే మేము చచ్చినట్టే కదా బతికి ఉన్న మమ్మల్ని ప్రభుత్వం సచ్చినోళ్ల కింద చూస్తున్నది. రైతుబంధు మొదటి సారీ వచ్చింది తర్వాత రావట్లేదు. గిరిజనులకు ఇచ్చిన పట్టా భూములను రెవెన్యూ అధికారులు దఱణిలో ఆన్‌లైన్ చేయకపోవడంతో, రుణమాఫి కాకపోవడంతో పాటు రైతుబంధు, రైతు భీమా గిరిజనులు కోల్పోతున్నారు. నాసిరకం రేషన్ బియ్యం ఇస్తున్నందున తినలేక పోతున్నామని, బియ్యం



తీసువచ్చి ఆయనకు చూపించారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచగా మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం పొయ్యిలో పెట్టుకోవడానికి అడవి నుంచి కట్టెలు తెచ్చుకోనివ్వట్లేదు. అడవిలో ఉన్న గిరిజన బిడ్డలు ఎట్లా వండుకోవాలి, ఏమి తినాలి, అడవిలో హక్కులు లేకుండా చేస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం భూమి పట్టాలు ఇచ్చింది. కేసిఆర్ ప్రభుత్వం కొత్త పట్టా పాస్ బుక్కులు ఇవ్వడం లేదు. ధరణి ఆన్‌లైన్‌లో మా భూములు వివరాల ఎక్కించడం లేదు. ధరణిలో పేరు లేకపోతే బతికి ఉన్నా చచ్చినట్టే కదా? అంటూ గిరిజనుల వద్ద ఉన్న పాత పాస్ పుస్తకాలు తీసుకువచ్చి బట్టి విక్రమార్కకు చూపిస్తూ గోడును వెళ్ళబోసుకున్నారు. అటవీ అధికారులు మమ్మల్ని అడవిలోకి పోనివ్వడం లేదు, కాయలు, పండ్లు, తేనే, కుంకుడు కాయలు కూడా తెచ్చుకొనివ్వడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఈ ఇచ్చిన రైతు రుణాల మాఫి చేస్తాం అన్నారు. ఆయన స్పందిస్తూ సమస్యలన్నిటికి పరిష్కారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రావడమే అడవి తల్లి గిరిజన ఇల్లు లాంటిది, అడవిని గిరిజనులు కాపాడుకుంటారు కానీ నష్టం చేయరు. అడవితో మమేకమై బతుకుతున్నారు. ఇబ్బంది పెడితే ఉద్యమం తప్పదు తెలంగాణ తెచ్చుకుందే ఆత్మగౌరవాన్ని భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోం. గిరిజన బ్రతుకులు మార్చడం కొసం కాంగ్రెస్ హయాంలో ఎస్టి,ఎస్సి సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చాం. ధనిక రాష్ట్రంలో ఐటిడీఏలను నిర్వీర్యం చేసి గిరిజన బతుకు ఆగం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం.

**-----బ్రిటిష్, నిజీములను తలపిస్తున్న బిఆర్ఎస్ పాలన....**

గిరిజనుల బాధలు ఉంటే ఈ ప్రభుత్వం ఎంత కర్కశంగా ఉందో అర్థమవుతుంది. నిజాం, బ్రిటిష్



పరిపాలనలో కూడా గిరిజనులపై ఇంత నియంతృత్వం లేదు జల్, జంగల్, జమీన్ అని అడవి బిడ్డ కోసం పెరాటం చేసిన కొమరం భీమ్‌ను అరెస్ట్ చేసిన బూసిమెట్ట క్యాంపు ప్రాంతాన్ని మంగళవారం పాదయాత్రలో సందర్శించారు. భట్టి మాట్లాడుతూ అడవి మనది, అడవిపై హక్కులు కూడా మనవే మనల్ని ఆపేదెవరు, మీహక్కులను కాపాడుతాను, మీ వెనుక కాంగ్రెస్ పార్టీ ఉంది, వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమే, అప్పుడు మీ అందరికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మొదటిపేజీ తరువాయి :**మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥జి.సి సుబ్బారాయుడు, ఆసుపత్రి పర్యవేక్షకులు డా॥హరిశ్చంద్రరెడ్డితో కలిసి సందర్శించి ఆసుపత్రిని పలు వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించాలని, అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్, ఐ.సి.యు వార్డులలో సిబ్బందిని ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలలో ప్రతి రోజు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగులకు సమయానుసారంగా పోషకాహారాన్ని అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఎలాంగి ఫిర్యాదులు లేకుండా పనులు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, సమన్వయంతో పని చేస్తూ రోగుల ఆరోగ్య రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని, మూత్రశాలలు,కోసం ప్రభుత్వం చేపట్టిన మహిళా ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న సేవలు, జిల్లా ఆసుపత్రికి సిఫారసుపై వచ్చిన వారికి అందిస్తున్న వైద్య సేవలపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా॥నీరజ, ఆసుపత్రి సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు అడవుల పాత్ర కీలకం

**మొదటిపేజీ తరువాయి :**జిల్లా అటవీశాఖ కార్యాలయం నుంచి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చౌరస్తా వరకు ర్యాలీ అనంతరం కమిటి ఆవరణలో మొక్కలు, హరితవనములు మంత్రి సైక్లింగ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన ప్రజల కోసం అడవులు అని ఇతివృత్తంలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని జరుపు కోవాలని ఐక్యరాజ్యసమితి పిలుపు నిచ్చిందని, రానున్న తరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలని



లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ జంగల్ బచావో జంగల్ బడావో నినాదంతో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. అడవుల పరిరక్షణ చర్యల ఫలితంగా మన్యం మృగాల సంఖ్య గణనీయంగా అభివృద్ధి చెందిందని కవ్వాల్ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతాల్లో పులుల సంఖ్య పెరిగిందని వెల్లడించారు. అడవులను సంరక్షించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# టి.ఎస్-ఐపాస్ ద్వారా నిర్ధేశిత సమయంలోగా అనుమతులు మంజూరు

**మొదటిపేజీ తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి టి.ఎస్. -ఐపాస్ ద్వారా వివిధ శాఖల ద్వారా జారీ చేయవలసిన అనుమతులను నిర్ధేశిత సమయంలోగా అందజేయాలని, అనుమతులు పొందిన పరిశ్రమలు స్థానికులకు ఉపాధి కల్పించేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. టి-ప్రైడ్ పథకం ద్వారా దళితులు, గిరిజనులకు సంబంధించి 5 పెట్టుబడి, రాయితీ దరఖాస్తులను ఆమోదిస్తూ 23.91 లక్షల రూపాయలు, 3పావలా వడ్డీ రాయితీ దరఖాస్తులను ఆమోదిస్తూ 34 వేలు మంజూరు చేయడం జరిగిందని, 3 మట్టీ పైపుల తయారీ కంపెనీలకు నెలకు 1వేయి 510 టన్నుల చప్పున సింగరేణి నుండి బొగ్గు అనుమతి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం.ఎం.హరనాథ్, జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి ఆర్.సత్యనారాయణ, టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్. అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బాలకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంచిర్యాల శాఖ చీఫ్ మేనేజర్ గౌతమ్ గోసాయి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సహాయ అధికారి ఎం.రవి, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి ఎం. అశోక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దండేపల్లి, జన్నారం పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన సిపి రెమా రాజేశ్వరి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త





**మొదటిపేజీ తరువాయి :** మంచిర్యాల జోన్ మావోయిస్టు ప్రభావిత దండేపల్లి, జన్నారం పోలీస్ స్టేషన్‌లను రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి, మంచిర్యాల డిసిపి సుదీర్ రాంనాథ్ కేకన్, ఏసీపీ తిరుపతి రెడ్డిలతో కలిసి సందర్శించి, పోలీస్ స్టేషన్‌ల పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండి సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్‌లో ఉన్నటువంటి అన్ని పోలీస్ స్టేషన్‌లను సందర్శించి పోలీసు స్టేషన్‌లో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని, అక్కడ పని చేస్తున్నటువంటి అధికారులు, సిబ్బందితో కలిసి మాట్లాడడం, వారి సమస్యలు, వెల్ఫేర్స్ తెలుసుకోవడం, నూతన పోలీస్ భవనాల నిర్మాణాలు ఉంటే వాటి ప్రస్తుత పరిస్థితి తెలుసుకుని,తనిఖీ చేయడం జరుగుతుంది. దానిలో భాగంగా మంగళవారం దండేపల్లి, జన్నారం పోలీసు స్టేషన్ సందర్శించడం జరిగిందని దండేపల్లి పోలీస్ స్టేషన్ అనేది చాలా చారిత్మక పోలీసు స్టేషన్ ప్రాంతం, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్నటువంటి గిరిజన ప్రాంతాల ప్రజల కొసం కమ్యూనిటి కనెక్ట్ కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులతో చర్చించడం జరిగిందని తెలిపారు. మారుమూల ప్రాంతంలో ఉన్నటువంటి ట్రైబల్ ప్రాంతాలను తిరిగి "గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను పటిష్టం చేస్తాం అన్నారు. ప్రజల కోసం పోలీస్ తరుపున చేసే ప్రతి కార్యక్రమంలో ఈ ప్రాంతంలోని ప్రజల సహ కారం ఉండాలి అన్నారు. ఆ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, లక్షెట్టి పేట సిఐ కృష్ణా రెడ్డి, ఎస్ఐ దండేపల్లి సాంబమూర్తి, జన్నారం ఎస్ఐ సతీష్ ఉన్నారు.

# వర్షాలతో దెబ్బతిన్న పంటల పరిశీలన

పెంబి, ప్రభాతవార్త :



ఇటీవల కురిసిన వడగళ్ల వానల కారణంగా నష్టం వాటిల్లిన పంట పొలాలను ఖానాపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు సుజాత క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. మంగళవారం రోజున ఇటిక్యాల, పసుపుల, పులగంపాండ్రి, హరిచంద్, తండా గ్రామాలలో పర్యటించిరైతులతో మాట్లాడారు. పంటనష్టం వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ అకాల వర్షాల కారణంగా పంటలలో తెగుళ్ళ ఉద్భృతి ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందు జాగ్రత్తగా లీటరు నీటికి 1 గ్రాము కార్బెండిజం కలిపి పంటపై పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజ్ కుమార్, రైతులు రవీంధర్, సురేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## కవిత్వాలు సజీవ సాక్షాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



కవిత్వాలు సజీవ సాక్షాలుగా ఉంటాయని, ఎన్ని కాలాలు,యుగాలు మారిన కవిత్వం సజీవమైందని, కవిత్వంతోనే సమాజంలో చైతన్యం సాధ్యమవుతుందని ప్రముఖ కవి, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా నిర్మల భారతి సాహిత్య, కళా, సాంస్కృతిక, సామాజిక సేవా క్షేత్రం ఆధ్వర్యంలో డాక్టర్ కృష్ణంరాజు ఆసుపత్రిలోని మినీ హాల్‌లో మంగళవారం రోజు జరిగిన కవితా గోష్టిలో కవులు తమ కవితలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, నిర్మల భారతి బాధ్యులు తొడిశెట్టి పరమేశ్వర్, బి.వెంకట్, అంబటి నారాయణ, నేరెళ్ల హన్మంతు, పోలీసు భీమేష్, శనిగారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఉపాధ్యాయ రివ్యూ మీటింగ్

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు నిర్మల్ పట్టణంలోని సేయింట్‌థామస్ హైస్కూల్‌లో డిఈవో రవీంధర్‌రెడ్డి అధ్యక్షతన ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలోనఇ అన్ని యాజమాన్యాల పాఠశాలల ఉపాధ్యాయులు తమ పాఠశాలల విద్యార్థులు ప్రీఫైనల్ 1,2లో ఇంగ్లీస్ సబ్జెక్టులో సాధించిన గ్రేడ్, ఏప్రిల్ 2 నఉంచఇ జరిగే పబ్లిక్ పరీక్షల్లో పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధించే దిశగా 15 రోజుల్లో విద్యార్థులకు శిక్షణ, పరీక్షలకు అవసరమైన మెళకువలు అందిస్తామని తెలిపారు. జిల్లా పరీక్షల అధికారి పద్మ, జిసిడిఓ శ్రీదేవి, నిర్మల్ ఎల్టా విభాగం అధ్యక్షుడు కడార్ల రవీంద్ర, వేణుమాధవ్, వివేకానంద ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన పీఏసీఎస్ చైర్మెన్ గంగాధర్‌కు సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఇటీవల నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ చైర్మెన్ బోండ్ల గంగాధర్‌కు మంగళవారం రోజు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి పనులపై సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతిధులు మహిళలకు బదులు వారి భర్తలు హాజరయ్యారు. మేడిపల్లి ఎంపిటిసి విలాస్, న్యూముజ్గి సర్పంచ్, రైతుబంధు మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మేడిపల్లి సర్పంచ్ కుంట పద్మాకర్, లక్ష్మణ్‌లు హాజరయ్యారు.

## ప్రభుత్వ కళాశాలలో తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ

కుభీర్, ప్రభాతవార్త :



కుభీర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కుభీర్ మండల తహసిల్దార్ విశ్వంబర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ద్వితీయ సంవత్సరంలో రాజనీతి శాస్త్రం, గణితం ఎ, వృక్షశాస్త్రంలో మొత్తం 143 మంది విద్యార్థులకు 141 మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరిండెంట్ పి.సునీల్ కుమార్, డివో వెంకటేశ్వర్లు తెలిపారు.

## కంటిచూపుతో బాధపడేవారు పరీక్షలు చేయించుకోవాలి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



ప్రజలెవరు కంటి సమస్యలతో బాధపడొద్దనే ఉద్దేశంతో కంటి వెలుగునఉ ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు కౌన్సిలర్ సయ్యద్ అబ్రహార్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని షేక్‌సాహెబ్ పేట్‌లో మంగళవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి చూపు సమస్యతో బాధపడేవారు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో మాజీ మున్సిపల్ చైరెమన్ అజీమ్‌బిన్ యాహియా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్వేద గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

తల్వేద గ్రామంలో నిర్మల్ మండలం ఎంపిపి తల్వేద గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. నిర్మల్ మండల ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి తెలంగాణ ప్రభుత్వం గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన రాష్ట్రస్థాయి బృంధ సభ్యులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి వాకాటి కరుణ ఆదేశాల మేరకు సోన్ మండలంలోని జాఫ్రాపూర్ ప్రాథమిక పాఠశాలను ఎఫ్ఎల్ఎన్, ఎస్ఎస్‌సీ పరీక్షల రాష్ట్రస్థాయి బృంధం సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, నాగుల రవి సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్ అమలు తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. వీరివెంట ప్రధానోపాధ్యాయుడు పుట్ట రవికిరణ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నిర్మల్ వార్త



## చికిత్స కోసం ఆర్థికసహాయం అందజేసిన మిత్రబృంధం సభ్యులు

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరం బ్యాచ్ మిత్రుల బృంధం ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలం రంగంపేట గ్రామానికి చెందిన పొలాస రవి బ్రేయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని వారి స్వగ్రామం రంగపేట గ్రామానికి వెళ్లి రవి కూతురికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీర్నంది గ్రామ సర్పంచ్ లక్ష్మణ్‌రావు, జన్నారపు శంకర్, కథలాపురం ప్రవీణ్, వేల్పుల నవీన్, కొప్పుల రాజేష్, జక్క పరిమల్, దాత్మక లక్ష్మణ్, గాజుల శ్రీనివాస్, రాచమల్ల భద్రయ్య, గట్ల రవికుమార్, బత్నాస్ శేఖర్, బదావత్ అమర్‌సింగ్, జక్కుల నవీన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి సెర్ప్ ఉద్యోగుల క్షీరాభిషేకం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :




23 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పే స్కేల్‌ను వర్తింపచేయడం చాలా సంతోషంగా ఉందని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి సెర్ప్ ఉద్యోగులతో కలిసి ఆయన క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సీఎం కేసీఆర్, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్ భవన్‌లో ఉగాది ఉత్సవాల్లో జిల్లా వాసులు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళిసై నిర్వహించిన ఉగాది ఉత్సవాలకు నిర్మల్ జిల్లాకు చెందిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సభ్యులు హాజరయ్యారు. గవర్నర్ మాట్లాడుతూ యఉవత దేశానికి వెన్నుముఖ అని అన్నారు. పాల్గొన్న వారిలో అసిసోయేషన్ అధికారి యాటకారి సాయన్న, యూత్ కోఆర్డినేటర్ అధికారి విజయ్, సుంకరి గాయత్రి, జక్కుల నిఖిత, శ్రీహర్షిణి, శ్రీనిత్య, అఖిల్, యోగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ కవిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆంగ్ల విభాగం సహాయ ఆచార్యులు, ఐక్యూఏసి కోఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

## విభిన్నంగా...వినూత్నంగా...

ఆంగ్ల విభాగం ఆధ్వరనయంలో నిర్వహించిన ప్రపంచ కవితా దినోత్సవ కార్యక్రమం ఆద్యంతం విభిన్నంగా వినూత్నంగా సాగింది. ఛాయాచిత్రాల ఆధారంగా అప్పటికప్పుడు కవిత్వం రాయించిన తీరు ఆకట్టుంకుంది. ఆంగ్ల తెలుగు సాహిత్యాలపై నిర్వహించిన క్విజ్ కార్యక్రమం ఆధ్యాపకులతో పాటు అధ్యాపకులతో పాటు విద్యార్థులను అలరించింది. కవిత్వం రాయడం అలవర్చు కోవాలని ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ పిలుపునిచ్చారు. మనలో ఉన్న భావాలను వ్యక్తం చేస్తే కవిత్వం పుడుతుందని తెలిపారు. అక్షర జ్ఞానం, అనుభవాల ఆధారంగా కవిత్వం పుడుతుందని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులందరూ భావిభారత కవులుగా తయారవ్వాలని అకాడమీక్ కోఆర్డినేటర్ పి.శ్రీలత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం

**-శ్రీరాంపూర్ జియం.బి.సంజీవ రెడ్డి**

**-కిడ్నీ వ్యాధి నిర్ధారణ, నివారణ చర్యలపై అవగాహన సదస్సు**

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలోని సీఈఆర్ క్లబ్‌లో కిడ్నీ వ్యాధి నిర్ధారణ, నివారణ చర్యలపై సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి హాజరై కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడానికి శ్రీరాంపూర్ ఏరియా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఎల్లవేళాల అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ఎస్ఓటు జియం త్యాగరాజు, డిజిఎంట (పర్సనల్)పి.అరవింద రావు, డివైసిఎంఓ డాక్టర్‌పి.రమేష్ బాబు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి, వృత్తి శిక్షణ కేంద్రం ఇంచార్జ్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, సీనియర్ పిఓ పి.కాంతరావు, సేవా సెక్రటరీ కొట్టె జ్యోతి, వైద్య సిబ్బంది, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించాలి

**-ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐ(యు) పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున జిల్లా ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్నాయని, మీడియాపై కూడా దాడులు చేయిస్తున్నాయని, ప్రజలకు భద్రత కల్పించడంలో విఫలమయ్యాయని, నిరుద్యోగ యువతి, యువలకులు ఉద్యోగం సాధించాలనే తపనతో నిద్రాహారలు మానేసి ఎంతో కష్టపడి చదివి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ ఉంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేపర్ లీకేజీలు జరిగి పరీక్షలను రద్దు చేసి తిరిగి మళ్లీ నిర్వహిస్తామని చెప్పడంతో అసహనానికి లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇవి ఆత్మహత్యలు కాదు ప్రభుత్వ హత్యలేనని ఈ పేపర్ లీకేజీ వెనుక ఉన్న అసలు సూత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని, భరతమాత దాస్యశృంఖలాలను బద్దలు కొట్టడానికి, బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి, నూనూగు మీసాల వయసులోనే బ్రిటిష్ పార్లమెంటుపై బాంబుల వర్షం కురిపించి చిరునవ్వుతో ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ అనే నినాదాన్ని యువతకు అందించిన విప్లవ కిశోరం, నేటి యువతకు ఆదర్శప్రాయుడు భగత్ సింగ్ 92వ వర్ధంతిని ఈ నెల 23న ఘనంగా నిర్వహించాలని, భగత్ సింగ్ ఆశయబాటలో నేటి యువత పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్, సంబోజి రాజేష్, రహీం, పద్మ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై పోలీసులు దాడికి నిరసనగా సంఘీభావం తెలిపిన లక్షెట్టిపేట న్యాయవాదులు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



రంగారెడ్డి కోర్టు న్యాయవాది బి.సత్యనారాయణ పై ఘట్‌కేసర్ పోలీస్ పాశవిక దాడికి నిరసనగా ఈ రోజు లక్షెట్టిపేట న్యాయవాదులు సంఘీభావం తెలియజేస్తూ కోర్టు విధులను బహిష్కరించడమైనది. న్యాయవాది పై పోలీసుల అన్యాపూరిత దాడులను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎస్. ప్రదీప్ కుమార్, ఏ.జి.పి పద్మ, న్యావాదులు ఈ,రాజేశ్వరరావు, కె.భూమరెడ్డి, అక్కల శ్రీధర్, కారుకూరి సురేందర్, నరేందుల సురేందర్, కొమిరెడ్డి సత్తన్న, నగురు రవీందర్, చుంచు తిరుపతి స్వామి, నాయిని సత్యగౌడ్, సిహెచ్. సుమన్ చక్రవర్తి, తాజోద్దిన్, సిహెచ్ శివశంకర్, సిహెచ్.మల్లికార్జున్, ఎస్ రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట మున్సిపాలిటీలో IIవ వార్డులో రెండో విడుత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన

**-మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన కంటి వెలుగు రెండవ విడుత కార్యక్రమాన్ని లక్షెట్టిపేట మున్సిపాలిటీ లోని 11వ, వార్డులో రెండో విడుత కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ పేద ప్రజల కొరకు సిఎం కేసిఆర్ కంటి వెలుగుతో చీకటి బ్రతుకల్లో కొత్త వెలుగు నింపేందుకు ఈ పథకం ప్రవేశపెట్టారని ప్రతి ఒక్కరిని ఇక్కడ ఉచితంగా పరీక్షలు జరిపి అవసరం ఉన్నవారికి కళ్ళ అద్దాలు ఇవ్వడంతో పాటు అవసరం అయిన వారికి శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా కంటి వెలుగు ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, కోఆప్షన్ నూనె ప్రవీణ్, మున్సిపల్ మేనేజర్ రాజశేఖర్, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# అర్హులైనటువంటి బీసీలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

**-తెలంగాణ బీసీ జాగృతి డిమాండ్**

మంచిర్యాల, ప్రభాతవార్త



మంగళవారం రోజున తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూంల విషయంలో బీసీలకు జరిగిన అన్యాయానికి గాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపిక ప్రక్రియలో బీసీలకు అన్యాయం జరిగింది. కూలీలు చేతివృత్తుల పనులు చేసుకొని కిరాయి ఇండ్లలో బతుకుతూ నిరుపేద బీసీలైన వారి విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండో విడత ఎంపిక ప్రక్రియలోనైనా బీసీలకు జనాభా ప్రాతిపదికన తగిన న్యాయం చేయాలని బిసి జాగృతి ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి అధ్యక్షులు వైద్య భాస్కర్, యువజాగృతి అధ్యక్షులు మంచేర్ల సదానందం, పట్టణ కోశాధికారి సల్ల విజయ్‌కుమార్, సీనియర్ బీసీ నాయకులు పొట్టల మల్లేష్, పెద్దపల్లి సూరయ్య, పరకాల మధునయ్య, వైద్య రవి, షేర్ల కనకరాజు, దాయకి మనోజ్, గుర్రం కనకరాజు వివిధ వార్డుల నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో అర్హులైన ఇండ్లు లేని బీసీ మహిళలు హాజరైనారు.

# జాతీయ స్థాయి పోటీలకు బెల్లంపల్లి వాసి ఎంపిక

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ఈ నెల 25నుండి 28వరకు మహారాష్ట్రలోని పుణెలో జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ జావెలిన్ త్రో జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి బెల్లంపల్లికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, స్కై జిమ్ సభ్యులు గుండం లక్ష్మణ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గుండం లక్ష్మణ్‌ను మంగళవారం రోజున స్కై జిమ్‌లో జిమ్ నిర్వాహకులు ఫిట్నెస్ ట్రైనర్ పన్నాల సదానందం, మంచిర్యాల జిల్లా క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి టి. రాజన్న అభినందించి శాలువా కప్పి సన్మానించారు. గుండం లక్ష్మణ్ తిర్యాణి మండలంలోని పంగిడి మాదర ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ సభ్యులు కంటేవాడ రాములు, పులిశెట్టి కిష్టస్వామి, చిలుముల భరత్ జిమ్ సభ్యులు పాల్గొని లక్ష్మణ్‌ను అభినందించారు.

# బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో తై బజార్ వేలం పాట

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం రోజున 2023-24 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి తై బజార్(కూరగాయల) వేలం పాట నిర్వించడం జరిగింది. ఈ వేలం పాటలో 20 మంది పాల్గొన్నారు. అందులో నుండి ఎల్ల శ్రీనివాస్ తై బజార్ వేలం పాటను 13లక్షల 11వేలకు దక్కించుకున్నారు. గత సంవత్సరం 2022-23కు సంబంధించిన తై బజార్(కూరగాయల) వేలం పాట పాత బకాయిలు 9లక్షల 20వేలు పూర్తిగా చెల్లించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కమిషనర్ ఆకు వెంకటేష్, రెవెన్యూ ఆఫీసర్, భుజంగరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వర్, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ మాసాన్ని ముస్లీం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- డీఎస్పీ కరుణాకర్**

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*



రంజాన్ మాసాన్ని ముస్లీం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ అన్నారు. మంగళవారం రంజాన్ పండుగను పురస్కరించుకుని కాగజ్‌నగర్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ బుద్దే స్వామి ఆధ్వర్యంలో శాంతి కమిటి ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డీఎస్పి కరుణాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23న ప్రారంభం కానున్న రంజాన్ మాసాన్ని ముస్లీం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ టౌన్ ఎస్‌ఐ చంద్రశేఖర్, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్‌శాఖ అధికారులు, ఎంఐఎం కాగజ్‌నగర్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ముబీన్, కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన అన్ని మజీద్‌ల సదర్లు, మైనార్టీ నాయకులు, ముస్లీం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**-జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పెల్లెను అభివృద్ధి చేసే లక్ష్యంతో సీఎం కేసిఆర్ శ్రమిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా అందవెల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ 15 లక్షల రూపాయల నిధులతో



గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలోని పాఠశాల ప్రహారిగోడ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెకార్తి గంగన్న, ఎంపిటిసి శ్యామ్‌రావు,ఉప సర్పంచ్

# ప్రజా సమస్యలపై బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టింపు లేదు

**-భూసిమెట్ట క్యాంప్ వాసుల సమస్యలు పరిష్కరించాలి**

**- అడవి బిడ్డలదే అడవి**

**-కాంగ్రెస్ పాదయాత్రలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

*జైనూర్, ప్రభాతవార్త :*

ప్రజా సమస్యలపై బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అసలు పట్టింపు లేదని కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రారంభించిన కాంగ్రెస్ పాదయాత్ర మంగళవారం ప్రజా సమస్యలు అడుగూ భరోసా కల్పిస్తూ కొనసాగించారు. జైనూర్ మండలంలోని జామిని గ్రామం నుండి పాదయాత్రను ప్రారంభించారు. ఏజేన్సీ గిరిజనేతరుల సమస్యలు పరిష్కరించాలని, ఏజెన్సీ షెడ్యూల్ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్ భట్టి విక్రమార్కకు కోరారు. భూసిమెట్ట గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలను కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందికు కనీస వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం పాదయాత్రలో భాగంగా భూసిమెట్ట క్యాంపు గ్రామాల్లో ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భూసిమెట్ట క్యాంపు గ్రామాల్లో ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భూమిసెట్ట క్యాంపు గ్రామంలో రైతులకు పట్టాలు అందలేదని, కనీస వసతులు లేక దుర్భ జీవితాన్ని కొనసాగిస్తున్నారని గ్రామస్థులు వారి ఆవేదన తెలుపుతున్నట్లు సీఎల్పీ నేత తెలిపారు. మిషన్ భగీరథ కమీషన్ భగీరథగా మారిందని ఎక్కడ సరిగా నీరందడం



లేదని తీవ్రంగా విమర్శలు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఐటిడి వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. ఈ సందర్భంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మర్సుకోలా సరస్వతి, టిపిసిసి సభ్యుడు డాక్టర్ గణేష్, నాయకులు ఇస్లాం కోటేష్‌బాబు పఠాన్ ఉన్నారు.

# బెజ్జూర్‌లో స్వల్ప భూప్రకంనలు

*బెజ్జూర్,ప్రభాతవార్త :*

బెజ్జూర్ మండలంలో మంగళవారం ఉదయం స్వల్ప భూ ప్రకంపనలు జరిగినట్లు స్థానికులు తెలిపారు. రెండు సెండ్ల పాటు భూమి కంపించిందని దీనితో ఇంట్లోని పాత్రలు, వస్తువులు కింద పడ్డట్లు స్థానికులు తెలిపారు. ఎలాంటి ప్రమాదం జరగనప్పటికి మండల ప్రజలు బయాభ్రాంతులకు గురయ్యారు.

# అదుపుతప్పి కారు బోల్తా

*బెజ్జూర్, ప్రభాతవార్త :*



బెజ్జూర్ మండలంలోని సలుగుపల్లి ప్రకృతి వనం మూలమలుపు వద్ద మంగళవారం కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో పలువురికి గాయాలు కాగా గాయపడ్డ వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు శుభకార్య నిమిత్తం వెళ్తుతున్న సందర్భంలో ప్రమాదం సంభవించినట్లు స్థానికుల సమాచారం.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

*చింతలమానేపల్లి,ప్రభాతవార్త :*



చింతలమానేపల్లి మండలం దిందా గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ డుబ్బుల నానయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసి గ్రామాలలో అంతర్గత రోడ్లు నిర్మాణ చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు డుబ్బుల వెంకయ్య, సర్పంచ్ దుర్వ యశోధ, ఉపసర్పంచ్ డగె సురేష్, ఆరెకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొర్కుటి సోమయ్య నాయకులు డోకె నారాయణ, డగే తోగయ్య, సంతోష్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాలి వాన భీభత్సవం

*కౌటాల, ప్రభాతవార్త :*



మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం సాయంత్రం గాలులతో కూడిన వర్షం కురిసింది. గాలులకు వర్దండి గ్రామంలో కరెంటు స్తంభాలు విరిగి కరెంటు తీగలు నేలపై పడ్డాయి. గాలివానకు మొక్క జొన్న, మిరప,పుచ్చకాయ తోటలు దెబ్బతిన్నాయి. మొక్కజొన్న పంట చేతికి వచ్చే క్రమంలో ఇలాంటి అకాల వర్షాలు రావడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. విరిగిన స్తంభాలను,కరెంటు తీగలను విద్యుత్ అధికారులు సరిచేస్తున్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# సీపీఐ జనరల్ బాడీ సమావేశంను జయప్రదం చేయండి

**-సిసిపై రాష్ట కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ పిలుపు**

*ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :*



ఈనెల 26వ తేది మంచిర్యాల జిల్లాలోని ఇందారం క్రాస్ నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మోటరన బైకు ర్యాలీతో ప్రారంభమై న్యూ నస్పూర్ కమిటి హాల్లో సభ జరుగుతుందని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పార్టీ ట్రేడ్ యూనియన్, విద్యార్థి, యువజన, మహిళ సంఘం నాయకులు అందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేండ్ కలవేన శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని శంబాశివరావు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## మండల కేంద్రంలో ఆట స్థలం మంజూరు చేయాలని వినతి

*వాంకిడి ,ప్రభాతవార్త :*



వాంకిడి మండల కేంద్రంలో ఆట స్థలం మంజూరు చేయాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుకు లెటర్ ప్యాడ్ ద్వారా వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి డాక్టర్ అజేయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఎన్నోసార్లు ఆటస్థల మంజూరు కోసం దరఖాస్తులు ఇచ్చినప్పటికి ఎలాంటి స్పందన రాలేదు కాబట్టి వాంకిడి మండల కేంద్రానికి ఒక ఆట స్థలం మంజూరు చేసి యువత ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్స హించాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు. జిల్లా కేంద్రానికి దగ్గరలో వాంకిడి మండలంలోని బెండర గ్రామంలో ఉన్న ఆదర్శ డిగ్రీ కళాశాలకు తాగునీటి సదుపాయం కల్పించాలని, అదే విధంగా మౌలిక వసతులు లైబ్రరీ, కాలేజికి వెళ్లే దారి బుడదమయంతో కూడి ఉండడంతో విద్యార్థులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కాలేజికి వెళ్లే రోడ్డు మరమ్మత్తులు చేయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

## పంటలను పరిశీలించిన ఏఈఓ గౌషియా బేగం

*పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :*



పెంచికల్‌పేట్ మండలంలోని దర్గపల్లి గ్రామంలో మంగళవారం మొక్కజొన్న మరియు వరి పంటలను ఏఈఓ గౌషియా బేగం పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. మక్కలో కత్తెర పురుగు నివారణఖు క్లోరోస్ త్రినిప్రోల్ 60ఎంఎల్ ఏకరానికి మరియు ఆకు ముడత నివారణకు ప్రోపికోనాజాల్ నీటికి 1 ఎంఎల్ చొప్పున కలిపి పిచికారి చేసి నివారించుకోవాలని చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థుతులలో వరి పొలాలలో కాండం తొలుచు పురుగు గమనించడం జరిగింది. ఇందుకుగాను కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా లీటర్ నీటికి మరియు అగ్గి తెగులు లక్షణాలు గమనించినట్లయితే 0.6 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అని ఏఈఓ గౌషియా సూచించారు. వెంట రైతులు కర్నె సత్తయ్య, కర్నె తిరుపతి, బూరుగు సత్తయ్య, సందకారి శ్రీనివాస్ ఉన్నారు.

# జైనథ్ ఆలయాన్ని దర్శించుకున్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్

జైనథ్, ప్రభాతవార్త:

జైనథ్ శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయాన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ వై. శోభ మంగళవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ చరిత్రను టూరిజం గైడ్ లింగన్నను అడిగి తెలుసుకున్నారు. ఆలయ పూజారి ధీరజ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. జైనథ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్



మేనేజర్ జితేందర్ అరుణ్‌గిరి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ వై శోభను శాలువాతో సత్కరించారు. వీరి వెంట ఆలయ మాజీ చైర్మన్ పి వెంకట్‌రెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జీఎం సంధ్యారాణి, ఆర్ఎం వెంకట్రరెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, ఎండోమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూత్రశాలలు వినియోగంలోకి తీసుకు రావాలి

**- బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి**

జైనథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను విద్యార్థుల కోరిక మేరకు మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో



మాట్లాడారు. పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు పడుతున్న అవస్థలపై గత సంవత్సర కాలంగా ఉద్యమిస్తే స్పందించిన ప్రజాప్రతినిధులు నూతనంగా మరుగుదొడ్లు నిర్మించారన్నారు. కానీ వాటిని వినియోగంలోకి తీసుకో రాకుండా తాళం చేసి ఉంచడంతో విద్యార్థులు ముందులాగే అవస్థలు పడుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాఠశాలకి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. ఆమె వెంట స్థానిక ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి, అశీష్‌రెడ్డి, సబ్దార్,కాంత, అశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

**- 2వేల మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు**

బోథ్, ప్రభాతవార్త:

ప్రపంచ అటవీ దినోత్స వాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఉద్యాననంలో 2వేల మొక్కలు ఎంపీపీ, అటవీశాఖ అధికారులు, సిబ్బంది నాటారు. ఈసందర్భంగా ఎంపీపీ తుల శ్రీనివాస్



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక అయినటువంటి హరితహార కార్యక్రమాన్ని చేపట్టి దేశంలోనే హరితహారం అగ్రస్థానంలో ఉన్నామన్నారు. అడవుల్లో చెట్లను స్మగ్లర్ల నుంచి కాపాడటానికి అటవీ అధికారులకు సహకరించి అడవులను కాపాడాలనాన్నరు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అటవీ శాతం పెరిగిందని తెలిపారు. ముున్ముందు తారలకు నమిచ్చేది స్వచ్ఛమైన గాలి, నీరు కావాలని అందుకే మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదిగా పట్టా పొందిన ఆరెల్లి మల్లేష్ మాదిగ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ చేతుల మీదుగా సోమవారం న్యాయవాదిగా పట్టాను ఆరెల్లి మల్లేష్ మాదిగ స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తాను పొందిన న్యాయవాది పట్టాను తన కుటుంబానికి అంకితం ఇస్తున్నానని తెలిపారు. అలాగే సామాజిక బాధ్యతగా, సమాజంలో జరుగుతున్న సామాజిక వివక్ష, అణిచివేత, పట్ల అప్రమత్తంగా ఉంటూ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని కోరారు. న్యాయవాదిగా నాపై మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు.

## చిరుధాన్యాలపై అవగాహన

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలో మంగళవారం చిరుధాన్యాలపై ఏడబ్ల్యూసీ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో చిరుధాన్యాలపై పంచాయతీ సెక్రటరీలకు తెలియజేశారు. యుక్త వయస్సు బాలికలకు



చిరుధాన్యం, మినుముల గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత శిబిరాలు, రక్తహీనత గురించి చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ డి దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ముజీఫ్‌ఖాన్, కారోబారి ఆనంద్‌రావు, నూకల లక్ష్మన్నయాదవ్, లక్ష్మన్న, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, పోచ్చక్క, సునీత, సుచరిత, పద్మావతి పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం

జైనథ్, ప్రభాతవార్త:



నడుము బొక్క విరగడంతో ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించడంతో (ఓ) పాజిటివ్ రక్తం దొరకక ఆపరేషన్ ఆగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే దీంతో కుటుంబ సభ్యులు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ సామ రూపేష్‌రెడ్డిని సంప్రదించారు. అయితే ఆయన వెంటనే స్పందించి జైనథ్ మండలంలోని సాంగి గ్రామానిక చెందిన యువ నాయకుడు రాకేష్‌ను సంప్రదించడంతో ఆయన వెంటనే వచ్చి బాధితుడికి రక్తం ఇచ్చాడు. బాధితుడు జైనథ్ మండల కేంద్రానికి చెందిన బద్దం ప్రశాంత్‌రెడ్డి సంవత్సరాలు 45 ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే అత్యవసర సమయంలో స్పందించిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సామ రూపేష్‌రెడ్డి రక్తం అందేలా చూడడంతో బాధితుడికి వైద్యులు రక్తం ఎక్కించారు. అత్యవసర సమయంలో రక్తం అందించిన సామ రూపేష్‌రెడ్డి, రక్తం ఇచ్చిన యువ నాయకుడు రాకేష్‌ను కుటుంబ సభ్యులు అభినందించారు. వారితో పాటు కుటుంబ సభ్యులు బద్ధం నారాయణరెడ్డి, యువ నాయకుడు విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటను పరిశీలించిన అధికారులు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని కుప్టి, కుమారి గ్రామాల్లో కురిసిన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న, జొన్న పంటలను జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వడగళ్ల వర్షానికి మొక్కజొన్నపంట నేలకు పడిపోయిందన్నారు. ఈకార్యక్రమంలో బోథ్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్ స్వామి, మండల వ్యవసాయాధికారి భాస్కర్, సర్పంచ్ రాజు యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రమేశ్, ఉప సర్పంచ్ నరేష్‌రెడ్డి,రైతులు వెంకటరమణ, భోజన్న, గంగేశ్వర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## ఎస్సైకు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ ఎస్సై సుమన్ భరత్‌కి మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు బాబా శ్యామ్‌టైగర్ చావన్ పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర^మంలో సూర్యకాంత్, నాయకులు ఉన్నారు.

## కోర్కొండ సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన వాహిని

**-అభినందించిన జిల్లా ఎస్పీ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రతిష్టాత్మకమైన కోర్కొండ సైనిక్ స్కూల్ (ఆల్ ఇండియా సైనిక్ స్కూల్)లో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న ఒకే ఒక్క సీటును ఆదిలాబాద్ జిల్లా ఏఆర్ పోలీసు కానిస్టేబుల్ వేణు కుమార్తె వాహినికి రావడం గర్వకారణం. మంగళవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి విద్యార్థినిని ఆహ్వానించి అభినందించి, విద్యార్థినికి వాహినికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీసు ముఖ్య కార్యాలయ ఏఓ యూనిస్ అలీ, ఆర్ఐ అడ్మిన్ డి వెంకటి, సీసీ దుర్గం శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సభ్యులు గిన్నెల సత్యనారాయణ పాల్గొన్నారు.

## తెలంగాణ ట్రైకార్ చైర్మన్‌ను కలిసిన నాగోబాల ఆలయ చైర్మన్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



హైదరాబాద్ డీఎస్ఎస్ భవన్‌లో తెలంగాణ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్‌ను నాగోబా ఆలయ చైర్మన్ మెస్రం తుకారాం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారితో నాగోబా ఆలయ అభివృద్ధి కోసం తదితర పనుల గురించి చర్చించి ఆలయ చుట్టూ పరిసరా ప్రాంతాలలో చెత్త శుభ్రత కోసం ట్రాక్టర్, టెంట్‌హౌస్, ఫర్నిచర్ అందించాలని కోరారు. వారి వెంట ఎంపీటీసీ కోవా రాజేశ్వర్, డైరెక్టర్ కొరంగ సుంగు, మాజీ ఎంపీటీసీ కనక హనుమంతరావు, దుర్వ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా రాయుళ్లపై చర్యలు తీసుకోకుంటే రాస్తారోకో

## -అఖిల పక్ష నాయకుల డిమాండ్

జన్నారం, ప్రభాతవార్త



చెరువు కబ్జా రాయుళ్ల పై చర్యలు తీసుకోకుంటే ఈ నెల 24వ తేదీ రోజున ప్రధాన రహదారిపై రాస్తారోకో, వంటావార్పు కార్యక్రమం చేస్తామని గ్రామ అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు.

జన్నారం మండలంలోని తపాలపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన రైతులు, గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు మంగళవారం రోజున అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తపాలపూర్ గ్రామానికి చెందిన చెరువు భూమిలో నుండి ఇదే గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిపతి బుచ్చన్న, సర్పంచ్ నైనాల తిరుపతిలు 7ఎకరాల 20గుంటల భూమిని కబ్జా చేసి వారి బంశధువుల పేర్ల మీద అక్రమ పట్టా చేసుకున్న విషయం వెలుగులోకి వచ్చి ఇన్ని రోజులు గడిచిన అధికారులు ఇప్పటి వరకు కబ్జాదారులపై, దానికి సహకరించిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులే స్వయంగా ఆక్రమణకు గురి అయిందని చెప్పిన అక్రమ దారులపై చర్యలు మాత్రం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కబ్జాదారుల పైన అదేవిధంగా అక్రమంగా పట్టా చేసిన అధికారులపై తగిన చర్యలు తీసుకోకపోతే ఈ నెల 24వ తేదీన పార్టీలకు అతీతంగా ప్రధాన రహదారిపై రాస్తారోకోతో పాటు వంటా వార్పు కార్యక్రమం నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్ముల విజయన ధర్మ, గుంటుకు కొమురయ్య, జగన్, నాగేష్, సత్యనారాయణ, రాజన్న, రమేష్ గౌడ్, వీరయ్య, నగమల్లు, వంశీ, రాకేష్, సత్తయ్య, సత్యం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు సన్మానం

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



నూతనంగా ఎంపికైన ముస్లీం వెల్ఫేర్ సొసైటి సభ్యులు జిల్లాలోని ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. మంగళవారం సొసైటి సభ్యులు ప్రజా ప్రతినిధులను వేరు వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పిటిసిల ఫోరం అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు స్థానిక ఎంపీపీ మల్లీకార్జురావులను సన్మానించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు నూతనంగా ఎన్నికనైన ముస్లీం వెల్ఫేర్ సొసైటి కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండబ్ల్యూఎస్ అధ్యక్షుడు ఉబేద్ బీన్ యాఫియా(తరిక్), ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, ముఖ్య సలహదారులు మీర్‌సాబీర్ అలీ హోష్మీ, సయ్యద్ అన్సా ర్, ఖలీద్‌బిన్ అవాద్, సలహాదారులు సమీ ఉల్ హక్ ముబిన్, గౌరవ అధ్యక్షులు అహ్మద్ బిన్ అబ్దుల్లా, సయ్యద్ నిసార్, ఉపాధ్యాక్షులు ఎండి అహ్మద్, ఎండి తాజ్, ఎండి ఇమ్రాన్, ఎండి ఇర్ఫాన్ కార్యవర్గ సభ్యులు అఫ్సర్ తహేర్, ఎండి ఖలీల్, షకీల్ ఇర్ఫాన్, జమీల్, అబ్దుల్లా, అవాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి నర్సు మృతికి కారణమైన రమేష్‌పై చర్యలు తీసుకోవాలి

జైనూర్,ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణ కేంద్రంలో గల ప్రైవేటు ఆస్పత్రిలో నర్స్‌గా పనిచేస్తున్న జగ్నక రేణుక కారకుడైన రమేష్‌పై చర్యలు తీసుకోవలాని ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణుకతో లంబాడా తెగకు చెందిన రమేష్ ప్రేమ పేరిట సహజీవనం చేసి గర్భవతిగా మార్చాడని, ఎవరికి తెలియకుండా ఎనిమిది నెలలు గర్భవస్థలో మరణించేలా కారకుడయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేణుక శవం కుటుంభీకులకు ఇంటి వరకు అందించకుండా మార్గమధ్యలో కెరమెరిలో అందించాడని రేణుక మరణానికి కారకుడు రమేష్ ఉన్నాడని ఆరోపించారు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుడిమతే విశ్వనాథ్, దేశ్ముఖ్, జైనూర్ మండల ఆదివాసి నాయకులు ఉయ్కా చందన్‌షావు, కనక రంగారావు, దత్తు, లింగు, భారత్, భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇది నిరుద్యోగుల విజయం

## -ఓయూ జేఏసీ అధ్యక్షుడు ఎల్చల దత్తాత్రేయ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం నిర్వహించే రాత పరీక్షల్లో రెండో పేపర్ ప్రశ్నపత్రాన్ని తెలుగు, ఆంగ్ల భాషల్లో ఇవ్వాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశిస్తూ సోమవారం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినవిషయం తెలిసిందే. పేపర్-2 ప్రశ్నపత్రం కేవలం ఆంగ్లం మాధ్యమంలోనే ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఆదిలాబాద్‌కు చెందిన ఓయూ జేఏసీ అధ్యక్షుడు ఎల్చల దత్తాత్రేయ తన మిత్రుడు విజయ్‌కుమార్ ద్వారా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈకేసును హై కోర్టు సీనియర్ అడ్వకేట్ బూర రమేశ్ వాధించారు. దీనిపై సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శరత్ తీర్పునిచ్చారు. రెండు భాషల్లో ప్రశ్న పత్రం ఇవ్వాలని తెలిపింది. కేసును వాదించి విజయం సాధించిన అడ్వకేట్ బూర రమేశ్‌ను కేసు వేసిన ఓయూ జేఏసీ అధ్యక్షులు ఎల్చల దత్తాత్రేయను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద జేఎల్ అభ్యర్థులు, నిరుద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నిరంజన్‌యాదవ్, సత్యపాల్,వంశీ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# నాగభూషణం విద్యాలయంలో ఉగాది పండుగ సంబరాలు

ముథోల్, ప్రభాతవార్త :




బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణం విద్యాలయంలో శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం ఉగాది పండుగ ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంస్కృతి, సాంప్రదాయ వస్త్రాలను ధరించి ఉగాది పండుగ విశిష్టతనఉ తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ బాబురావు, ఉపాధ్యాయులు సైతం తెలుగుదనం ఉట్టిపడేలా పంచెకట్టులతో, ఉపాధ్యాయినిలు చీరకట్టులతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. వేదిక అలంకరణలు తెలుగు సంవత్సరాది ఉగాది శోభనఉ తలపింపచేశారు. పాఠశాలను మామిడి, వేప ఆకులతో అలంకరించి పండుగ వాతావరణం నెలకొంది. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య వినాయకుని విగ్రహానికి , శ్రీ జ్ఞాన సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మట్టితో తయారుచేసిన శివలింగానికి అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగు పండుగలలో ఉగాది పండుగ మొదటిదని, తెలుగు సంవత్సరం మొదలయ్యేది ఈ ఉగాది పండుగ రోజు నుంచే అని పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు రవి కుమార్, కిషన్, రాజేశ్వర్, నర్సింగ్‌రావు, గోపాల్, శరత్ గైక్వాడ్, మహేంధర్, నరేష్, విమలత, రజిత, మౌనిక, కావేరి, రాధిక, వింధ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయిపూలే విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానం

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని బారెగూడ గ్రామంలో ఏప్రిల్ 4వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని మాలీ సంఘం గ్రామ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావును ఆహ్వానించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా లెండుగురె శ్యామ్‌రావు మాట్లాడుతూ కలిసి సమిష్టిగా కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం రూ. 5వేల రూపాయలను ఖర్చుల నిమిత్తం గ్రామ కమిటి సభ్యులకు అందజేశారు.

# వలస కార్మికులకు సభ్యత్వం లేదని తీర్మాణం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



పెయింటింగ్ వసల కార్మికులకు సభ్యత్వం లేదని పెయింటింగ్ వర్కర్స్ సొసైటి అధ్యక్షుడు తవిటి నరేష్ అన్నారు. మంగళవారం పేయింటింగ్ వర్కర్స్ సొసైటి కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలస కార్మికులకు ఉపాధి కల్పిస్తాం కానీ సభ్యత్వం ఇవ్వడం లేదని తీర్మాణ చేస్తున్నట్లు వారు తెలిపారు. అంతకు ముందు పెయింటింగ్ కార్మికుల సమస్యలపై కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్,పట్టణ సీఐ బుద్దే స్వామిలకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బడుగు కుమార్, నీలం కృష్ణ, లక్ష్మణ్ మండల్, పరితోష్ విశ్వాస్, సయ్యద్ బాబా,సభ్యులు పాల్గొన్నారు.

# 23న జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానం

హాజీపూర్, ప్రభాతవార్త

గ్రామాల్లో ఉత్తమ ప్రగతి సాధించిన గ్రామ పంచాయతీలకు జాతీలయ పంచాయతీ అవార్డులు 2023ను ఈ నెల 23న ఇవ్వనున్నట్లు మండల అభివృద్ది అధికారి అబ్దుల్ హై ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో అవార్డు గ్రహీతలను షీల్డ్‌తో పాటు సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమయానికి హాజరు కావాలని కోరారు.

# చిరుధాన్యాలు తిని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

సారంగాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని గోపాల్‌పేట్ 1,2 అంగన్‌వాడీ సెంటర్‌లలో గ్రామస్థాయిలో గ్రామ సర్పంచ్ లింగవ్వ ఆధ్వర్యంలో పోషణ పక్షంలో భాగంగా మంగళవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయ గౌరీ, తల్లుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పిల్లలు, మహిళలు ప్రతీరోజు చిరుధాన్యాలను తిని ఆరోగ్యాలను కాపాడుకోవాలని,అలాగే వాటిలో ఉండే పోషక విలువలను వివరించారు. వయస్సు తగిన బరువు లేని పిల్లల ఇంటికి వెళ్లి ప్రతీరోజు ఆ పిల్లలకు ఎలాంటి పోషకాహారం ఇవ్వాలి, ఎంత పరిమాణం ఇవ్వాలి, ఏ సమయలో ఆహారం ఇవ్వాలనే దానికిపై తల్లులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ అంగన్‌వాడీ కార్యకర్తలు లత, శిరీష, ఏఎన్ఎం ఉమా, రాణి, అనురాధ, లక్ష్మిసునంద తదితరులు పాల్గొన్నారు.

# 14లక్షల పిల్లల పెండ్లి చేసిన ఘనత కేసీఆర్‌దే

**-ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**
**-లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

14లక్షల పిల్లల పెండ్లి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని ఉండం గ్రామంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోథ్ ఎమ్మెల్యే హాజరై 78 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చచేశారు. జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లా డుతూ మండల అభివృద్ధిని చేసు కుంటామని నేను చూసిన ఎమ్మెల్యేలలో రాథోడ్ బాపురావు చాలా గొప్పవారిని కొనియాడారు. కేసీఆర్ తెలంగాణ కోసం పోరాడింది నిజం కానీ, తెలంగాణను ఇచ్చింది సోనియాగాంధీ అని తెలెఇపారు. గ్రామ పంచాయతీలలో ట్రాక్టర్



వ్యవస్థను అసలు చూడలేము అనుకున్నా కానీ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక ప్రతి గ్రామానికి పంచాయతీ ట్రాక్టర్ రావడం ఎంతో గ్రామ అభివృద్ధికి సహకారంగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14లక్షల పిల్లలకు పెండ్లిళ్ల చేసిన ఘనత సీఎం కేసీఆర్ అని అన్నారు. ఉండం గ్రామానికి రూ.10లక్షలతో సీసీ రోడ్లు వేస్తామని, 15దళిత బంధు యూనిట్లు, 12 డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ పొచ్చుబాయి నర్సింహులు, ఉప సర్పంచ్ లక్ష్మి మల్లేష్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీఓ రామాకాంత్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, కన్వీనర్ తోట వెంకటేష్, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తలమడుగు ఎంపీటీసీ చంటి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రకాష్, జావిద్, గంగాధర్, గడుగు పొచ్చన్న, గజానంద్, శాస్త్రి, రమేశ్, సత్యనారాయణ, మహేశ్, వెంకట్‌రెడ్డి,



సంతోష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# అమ్మాయి మృతికి కారణమైన వ్యక్తిని వెంటనే ఉరితీయాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

ఆదివాసీ అమ్మాయి మృతికి కారణమైన లంబాడా తెగకు చెందిన లావద్యా రమేశ్ అనే వ్యక్తిని వెంటనే ఉరితీయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు జగ్నక్ భారత్, ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు పుర్క చిత్రు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు జగ్నక భారత్ మాట్లాడుతూ కమురంభీం జిల్లా కెరమెరి మండల అగర్వాడ గ్రామానికి చెందిన జగ్నక రేణుక (27) గత కొన్ని సంవత్సరాలుగా నిర్మల్ పట్టణంలో ప్రయివేట్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్‌గా పని చేస్తున్న నేపథ్యంలో లావుద్యా రమేశ్ అనే లంబాడా తెగకు చెందిన వ్యక్తితో పరిచయం అయింది. పరిచయం కాస్త ప్రేమగా మారి కుటుంబ సభ్యులకు తెలియకుండా కొంతకాలంగా సహజీవనం చేస్తున్న క్రమంలో ఆమెకు 8 నెలకు నిండగా కడుపు నొప్పి రావడంతో రమేశ్ ప్రభుత్వ ఆస్పత్రిలో తీసుకెళ్లగా ఆమె రక్తహీనత వల్ల మృతి చెందిందని, అమ్మాయి శావాన్ని ఇంటికి కాకుండా కెరమెరి సమీపంలో అప్పచెప్పడం పై పలు అనుమానాలకు దారి తీస్తుందని తుడుందెబ్బ నాయకులు ఆరో పిస్తున్నారు. నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రిలో మరణిస్తే పోస్టుమార్టం చేయకుండా శవం ఎలా తీసుకువస్తారని నిలదీశారు. వెంటనే దీనిపై దర్యాప్తు చేసి మృతి చెందిన అమ్మాయి మరణానికి కారణమైన రమేశ్ అనే వ్యక్తిని వెంటనే ఉరి తీయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు నిర్వహిస్తామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఇంద్రవెల్లి మండల కమిటీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షులు గెడం భారత్ సోయం మురారీ, చాహకటి మాణిక్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవితను ఈడి వేధించడం సరికాదు

**- బండి సంజయ్‌కి మతిభ్రమించి మాట్లాడుతున్నాడు**
**- రేవంత్‌రెడ్డి ఆధారాలు చూపెట్టి మాట్లాడాలి**
**- రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 23 నుంచి టీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రాష్ట్రంలో పంటల నష్టం జరి గిందని, పంటనష్టపరిహారం అంచనా వేయాలని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇదివరకే ఆదేశించారని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత మహిళా అని చూడకుండా ఈడీ అధికారులు వేధించడం సరికాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై పక్షపాత ధోరణి అవలంభిస్తుందని మండిపడ్డారు. కేవలం ఈడీ సిఐడి విచారణలు, వేధింపులు టీఆర్ఎస్ నాయకులపైనే జరుగుతున్నాయని విమర్శించారు. పేపర్ లీక్ విషయమై ఆధారాలు చూపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రఎడ్డి మాట్లాడాలని హితవు పలికారు. అదానిపై జేపిసి వేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ఎస్ 100 సీట్లను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు.



## బ్రిడ్జిను సందర్శించిన మంచిర్యాల ఎమ్మెల్యే

మంచిర్యాల, ప్రభాతవార్త

మంగళవారం రోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అండర్ బ్రిడ్జిని సందర్శించిన స్థానిక శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మంచిర్యాల నియోజకవర్గ కేంద్రంలోని టూ టౌన్లో ఉన్న అండర్ బ్రిడ్జి దగ్గర వర్షకాలంలో ఎదురై వర్షపు నీళ్ల నిలవ సమస్యలను పరిష్కరించాల్సిందిగా సోమవారం సికింద్రాబాద్‌లో ఉన్న సౌత్ సెంట్రల్ రైల్వే కార్యాలయంలో జీయంను కలిసి టూ టౌన్లో ఉన్న అండర్ బ్రిడ్జి దగ్గర నీళ్ల నిలువ సమస్యను వివరించారు. సానుకులంగా స్పందించిన జీయం త్వరలోనే సమస్యను పరిష్కారిస్తామని హామీచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, యువ నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఉగాది కవి సమ్మేళనానికి జిల్లా వాసికి ఆహ్వానం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగను పురస్కరించుకుని ఈనెల 22న రవీంద్రభారతిలో నిర్వహించే ఉగాది కవి సమ్మేళనానికి జిల్లాకు చెందిన ప్రముఖ కవి, డాక్టర్ దామెర రాములుకు ఆహ్వానం అందింది. తెలంగాణ సహ జీవన సామరస్య విలువలు అనే అంశంపై ప్రత్యేక పఠనం ఉంటుందని అన్నారు. కవి సమ్మేళనానికి దామెర రాములుకు ఆహ్వానం రావడంపై జిల్లా సాహితీ కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎక్సైజ్‌శాఖ ఆకస్మిక దాడులు

పెంబి, ప్రభాతవార్త :



పెంబి మండలంలో మంగళవారం ఎక్సైజ్‌శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. మండలంలోని మందపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడెంకు చెందిన శ్రీపతి లక్ష్మి అనే మహిళ నిషేదిత గుడుంబా అమ్ముతుండగా అరెస్ట్ చేసినట్లు నిర్మల్ స్టేషన్ ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్ తెలిపారు. నింధితురాలి వద్ద సుమారుగా వంద ఎంఎల్ పరిమాణం గల గుడుంబా ప్యాకెట్లు మొత్తం కలిపి ఐదు లీటర్లు లభించినట్లు తెలిపారు. నింధితురాలిపై కేసు నమోదుచేసి క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ సెక్షన్ 41ఎ కింద నోటీసు ఇచ్చినట్లు, సెక్షన్ 110 కింద స్థానిక తహసిల్దార్ ఎదుట హాజరుపరిచి మరలా ఇలాంటి నేరం చేయకుండా సత్ప్రవర్తన కలిగి ఉండేందుకు బైండోవర్ చేసినట్లు తెలిపారు. అనంతరం పెంబి శివారు ప్రాంతంలోని మొక్కజొన్న చేనులో రహస్యంగా ఒక ప్లాస్టిక్ డ్రమ్ములో దాచి ఉంచిన సుమారు 200 లీటర్ల గుడుంబా తయారుకై సిద్దంగా పులియబెట్టిన బెల్లంపానకం కనుగొని నేరస్థలం వద్ద ధ్వంసం చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో నిర్మల్ ఎక్సైజ్ సిబ్బంది నరేంధర్, ముత్యం, ప్రకాష్, గౌతం, నిరోషా పాల్గొన్నారు.

## చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

బోథ్, ప్రభాతవార్త:



బోథ్‌లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయా గ్రామాలకు చెందిన 104 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సుమారు కోటి నలబై ఒక్క లక్షల రెండు వేల ఆరవై నాలుగు విలువైన చెక్కులను ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు లబ్దిదారులకు పంపిణీ చేశారు. అలాగే బోథ్, ఇచ్చోడ, నేరడిగొండ, బజార్‌హత్నూర్ మండలాలకు చెందిన లబ్దిదారులకు 11,98,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాపురావు అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సంధ్యారాణి, మండల కన్వీనర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ సంజీవ్‌రెడ్డి, జడ్పీ కోప్షన్, ఆర్‌బీఎస్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీగా రాజ్ మహమ్మద్

బోథ్, ప్రభాతవార్త:

బోథ్ మండలానికి చెందిన సీనియర్ నాయకుడు మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ జిల్లా జనరల్ సెక్రటరీగా రాజ్ మహమ్మద్ షేక్‌ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కమిటీతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు ముందుకు సాగుతామని తెలిపారు.

## సస్యరక్షణ చర్యలతో మెరుగైన ఫలితాలు

హాజీపూర్, ప్రభాతవార్త



సస్య రక్షణ చర్యలతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారిణి మార్గం రజిత అన్నారు. మంగళవారం మండలంలోని రాపల్లిలో మండల వ్యవసాయాధికారిణి మార్గం రజిత, ఏఈఓ శ్రీనిఖిత్ కలిసి వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో వరిలో అగ్గి తెగులు, సుడి దోమ ఉద్పతి ఉందని, అగ్గి తెగులు నివారణకు ట్రై ఫ్లాక్సీస్ట్రోబిన్ 25 శాతం టుబుకోనజోల్ 50శాతం 160 గ్రాములు ఎకరానికి, లేదా ప్రోపికోనజల్ ఎకరాకు 200 ఎమ్ఎల్ పిచికారి చేయాలన్నారు. మెడవిరవు లక్షణాలు కనబడినట్లైతే ట్రైస్కెక్లజోల్, మ్యాంకోజెబ్ 500 గ్రాములు కలిపి ఎకరాకు పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

## రేపు పశువుల వారసంత వేలం

కౌటాల,ప్రభాతవార్త :

ఈనెల 23న గురువారం కౌటాల గ్రామపంచాయతీకి సంబంధించిన 2023-2024 సంవత్సరం గాను పశువుల వారసంత వేలం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సుబ్బ సాయికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనేందుకు పశువుల సంతకు 70,000 రూపాయలు, వార సంతకు 50000 రూపాయలు దరావతుగా చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, మార్చి 21, ప్రభాతవార్త



పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటామని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు ఇటీవల ప్రమాదానికి గురైన గ్రామపార్టీ అధ్యక్షులు పటేల్ రామన్న, రాపాక లక్ష్మి, తోట ఉపేంద్రలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి, వైస్ ఎంపిపి జాటోతు దేవేందర్, సర్పంచ్ వెంకటేశ్వర్లు,తోట సురేష్, నలుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన : ఎస్సై రాణా ప్రతాప్

నెల్లికుదురు, మార్చి 21, ప్రభాతవార్త



డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వహింవోద్దని, అతివేగంతో డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు గురికావద్దని స్థానిక ఎస్సై రాణా ప్రతాప్ మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్ల యూనియన్‌కు స్థానిక పోలీస్ స్టేషన్లో అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... .ఆటోను తనిఖీ చేసె సమయంలో డ్రైవింగ్ లైసెన్సు, ఫిట్‌నెస్ ధృవీకరణ, పొల్యూషన్ ధృవీకరణ వంటి అన్ని పత్రాలు చూపాలన్నారు. ఆటోలో ప్రయాణించే మహిళల పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ప్రయాణీకులు ఆటోలో ఏమైనా విలువైన వస్తువులు మర్చిపోతే విధిగా పోలీస్ స్టేషన్లో అప్పగించి సహకరించాలన్నారు. అతివేగంతో డ్రైవింగ్, పరిమితికి మించి ప్రయాణీకులు ఎక్కించుకోవడం వంటివి మంచివి కాదని సూచించారు.

## వరి,మిర్చి పంటల పరిశీలన

దహెగాం, ప్రభాతవార్త :



వాతావరణ మార్పులతో అకాల వర్షాలు పడడంతో మండలంలోని మిర్చి,మొక్కజొన్న పంటలు దెబ్బతినడంతో దహెగాం, ఒడ్డుగూడ, గెర్రె, గిరవెల్లి గ్రామాలలోని పంటలను మంగళవారం ఏఈఓలు సుస్మిత, శోభన్, వెన్నెలలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వర్షం తక్కువ మోతాదులో కురవడంతో పంటలు స్వల్పంగా దెబ్బతిన్నాయని, అకాల వర్షాలు కురిస్తే పంట నష్టపోకుండా రైతులు జాగ్రత్తలుగా ఉండాలని, వర్షాల కారణంగా పంటలలో క్రిమి, కిటకాలు, తెగుళ్ల వస్తాయని వ్యవసాయాధికారుల సూచనల మేరకు సరైన పిచికారి మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం)జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్లు విడుదల

వాంకిడి, ప్రభాతవార్త :



వాంకిడి మండలంలోని బంబారా గ్రామంలో జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు బోరికర్ వినోద్ మాట్లాడుతూ బీజేపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలని, సంక్షేమం,మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడుదాం అని ఈనెల 23 నుండి 29 వరకు సీపీఎం పార్టీ అఖిల బారత కమిటి పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయి. ప్రజలు ప్రజా స్వామ్యవాదులు లౌకిక వాదులు, మేధావులు ఈ కార్యక్రమలో భాగస్వాములు కావాలని కోరారు. మోదీ, అమిత్ షాల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ 23 కోట్ల ప్రజానికాన్ని నిరుపేదలు చేశారన్నారు. లక్షల కోట్లు ఖర్చుపెట్టి బోలపేతం చేసిన ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని అన్నారు. భూములను, పరిశ్రమలను ఉపాధి కల్పించే రంగాలను పూర్తిగా కార్పొరేట్ పరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపంఎ పార్టీ నాయకులు మనాగ్కర్ రాజేశ్వర్, బర్రి సలక్క, జాడి ప్రకాష్, మల్లేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందిస్తాం :కలెక్టర్ శశాంక

తొర్రూరు రూరల్, మార్చి21, ప్రభాతవార్త



అకాల వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటనష్టాన్ని సర్వేచేయించి రైతులకు ప్రభుత్వంచే నష్టపరిహారాన్ని అందిస్తామని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం వర్షాల కారణంగా నెలకొరిగిన పంటలను సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన అకాలవర్షం కారణంగా మామిడితోట, మిర్చి, మొక్కజోన్న, వరి, పెసర, జోన్న తదితర నష్టపోయిన పంటలను సర్వేచేయించి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. తొర్రూరు మండలం హరిపిరాల దుబ్బతండ గ్రామశివారు బీమునితండాలో పంటలను సందర్శించి పంటనష్టాన్ని గుర్తించి రైతులకు సలహాలు, సూచనలు చేస్తూ ప్రభుత్వం నుండి పరిహారాన్ని అందిస్తామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ ఛత్రునాయక్, డిహెచ్ఎస్ఓ సూర్యనారాయణ, ఆర్డీవో ఎల్.రమేష్, తహశీల్దార్లు వివేక్, శివాని, నాగేంద్రబాబు, ఎంపిడివో సత్యనారాయణరెడ్డి, విజయలక్ష్మి, కుమార్, హార్టికల్చర్ రాకేష్, మండల సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఐదో రోజు జరిగిన ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా మాధ్యమిక విధ్యాధికారి శ్రీధర్ సుమన్ పేర్కొన్నారు. మంగళవారం ద్వితీయ సంవత్సరం జనరల్ గణిత, బాటనీ, సివిక్స్ సబ్జెక్టులతో ఐచ్చిక పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ 4021, ఒకేషనల్ 700 మొత్తం 4721 మంది విద్యార్థులకు గాను జనరల్ 3902, ఒకేషనల్ 658 మంది మొత్తం 4560 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మొత్తం 161 మంది గైర్హాజరయ్యారని, పరీక్షల్లో ఎప్పటికప్పుడు గైర్హాజరు విద్యార్థుల బార్ కోడ్ స్కానింగ్ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రశ్నాపత్రాల్లో అక్షల దోషాలను డిపార్టుమెంటల్ అధికారులు,సూపరింటెండెంట్లు ఎప్పటికప్పుడు విద్యార్థులకు తెలియజేస్తున్నారన్నారు. పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించడానికి డీఈసీ బృందం, 1 ఫ్లయింగ్ స్క్వాడ్ త్రిసభ్య టీం, 4 గురు సిట్టింగ్ స్క్వాడ్‌లు పర్యవేక్షించినట్లు తెలిపారు.

## ముస్తాబౌతున్న సీతారామచంద్రస్వామి ఆలయం

తొర్రూరు రూరల్, మార్చి21, ప్రభాతవార్త



ఈ నెల 30న జరిగే శ్రీరామనవమి వేడుకకు మండలంలోని అమ్మాపురం గుట్టపై నెలకొన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అన్ని హంగులతో ముస్తాబవు తుంది. చుట్టూప్రక్కల గ్రామాల నుండి అధికసంఖ్యలో భక్తులు హాజరవనున్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ సర్పంచ్ కడెం యాకయ్య ఆధ్వర్యంలో సీసీరోడ్డు, ఆలయ ప్రాంగాణంలో ఫ్లోరింగ్, లైటింగ్‌సిస్టమ్, మంచినీటిసౌకర్యం తదితర ఏర్పాట్లు చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ యాకయ్య మాట్లాడుతూ.. భద్రాచలం తర్వాత రెండో అతిపెద్ద శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు అమ్మాపురం గుట్టపై అంగరంగ వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో పనులు త్వరితగతిన పూర్తిచేయనున్నట్లు తెలిపారు. గుట్టపైకి వెళ్లడానికి భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం సీసీరోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. దీంతో గ్రామ ప్రజలు, భక్తులు ఆనందాన్ని వ్యక్తంచేస్తున్నారు.

## ఎక్సైజ్ టాస్కుఫోర్సు దాడులు

నెల్లికుదురు, మార్చి 21, ప్రభాతవార్త



మండలంలోని వావిలాల గ్రామంలో ఎక్సైజ్ టాస్కుఫోర్సు ఆధ్వర్యంలో గుడంబ దాడులను నిర్వహించినట్లు వరంగల్ ఎక్సైజ్ టాస్కుఫోర్సు ఎస్సై రజితారెడ్డి తెలిపారు. మంగళవారం వావిలాల గ్రామంలో నిర్వహించిన దాడుల్లో 50 కేజీల నల్లబెల్లం, 10 కేజీల పటిక, 30లీటర్ల గుడంబ, 6వందల లీటర్ల బెల్లం పానకంను స్వాధీనం చేసుకుని నిందితులు బొర బుచ్చమ్మ, రడం యాకయ్య, కోల రామకృష్ణలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ టాస్కుఫోర్సు సిబ్బంది పాల్గొన్నారు.